10

# “సత్యం తప్ప మరేది లేదు”

## (1 రాజులు 22)

సత్యం కంటె ఏ విషయాలు ప్రాముఖ్యమైనవి కావు. “సత్యమును మీరు తెలుసుకొందురు ఆ సత్యం మిమ్ములను స్వతంత్రులనుగా చేయును” అని యేసు చెప్పెను (యోహాను 8:32). జ్ఞానవంతుడు యిలా అన్నాడు, “సత్యమును అమ్మివేయక దాని కొనియుంచుకొనుము” (సామెతలు 23:23). సత్యాన్ని తెలుసుకోడానికి సమయాన్ని, శక్తిని వెచ్చించాలి, యిక ఒక్కసారి మనకు అది లభించిందంటే, మనం దాన్ని ఎట్టి పరిస్థితిలోనయినా హత్తు కొనియుండాలి, సుమా!

ఈ పాఠంలో మనం ఏదో సాధారణమైన సత్యాన్ని గురించి, అది ఎంత వరకు మంచిది అన్న విషయాన్ని గురించి కాక, దేవుని యొద్దనుండి తెలియపర్చబడిన సత్యం గురించే పట్టుదల కలిగియున్నాము. యేసు తండ్రితో యిలా అన్నాడు, “నీ వాక్కు సత్యమైనది” (యోహాను 17:17). దావీదు, “నీవే దేవుడవు, నీ మాటలే సత్యమైనవి” (2 సమూయేలు 7:28) అని అంటున్నాడు. 119వ కీర్తనలో కీర్తనాకారుడు దేవుని వాక్కు ఎంతో సత్యమైనది అన్న విషయాన్ని నొక్కి వక్కాణిస్తున్నాడు. “నీ ధర్మశాస్త్రము కేవలము సత్యము ... నీ శాసనములు సత్యమైనవి, నీ ఆజ్ఞలన్నియు సత్యమైనవి నీ వాక్య సారాంశము సత్యము” (142, 151, 160 వచనాలు).

మనం ఆ సత్యాన్ని గ్రహించాలని, బైబిలు గ్రంథంలో దేవుడు తన చిత్తాన్ని బయలుపరచాడు. ఆ సత్యము మనలను సత్యవంతులుగా చేయునని: ఆయన తనను గురించిన సత్యాన్ని, తన కుమారుని గూర్చిన సత్యాన్ని, మానవుని, పాపాన్ని గూర్చిన సత్యాన్ని, రక్షణను గురించిన సత్యాన్ని, క్రైస్తవ జీవితం జీవించడంలోని సత్యాన్ని; పరలోకం గురించి, నరకం గురించిన సత్యాన్ని తెలియజేస్తున్నాడు. ఈ రోజున లోకమంతా బైబిలు గ్రంథాలతో నింపబడివుంది. అలాంటప్పుడు “అయ్యో! సత్యాన్ని తెలుసుకోడానికి అవకాశాలు దొరకలేదే” అని సాకులు చెప్పడానికి ఆస్కారమేలేదు.

సరే యిక్కడ ప్రశ్న యేమంటే ఈ సత్యముతో మనం *ఏమి చేసుకుంటాము?* బహుశ ఈలాంటి వ్యాసంగాలను మరెన్నో చూచి యుంటారు: “మిగిలిపోయిన టర్కీ కోడితో చేయవలసిన 25 విషయాలు”; “స్టైరోఫోమ్ ప్యాకింగ్ బాల్స్‌తో చేయవలసిన 19 విషయాలు”; “మీ పాత పాలిష్టర్ లీషర్ సూట్‌తో చేయవలసిన మూడు విషయాలు.” మనం సత్యంతో వందలకొలది పనులుచేయవచ్చు. దీన్ని మనం వెదకవచ్చు (యిర్మీయా 5:1). మనం దాన్ని నమ్మవచ్చు తెలుసుకోవచ్చు (1 తిమోతి 4:3). మనం సత్యమునకు విధేయత చూపించవచ్చు (1 పేతురు 1:22). దాన్ని మాట్లాడవచ్చు (జెకర్యా 8:16; ఎఫెసీయులకు 4:15). దానితో మనం నడువవచ్చు (1 రాజులు 2:4; 3:6; కీర్తనలు 86:11). దానిని మనం అభ్యాసం

చేసుకోవచ్చు (యోహాను 3:21; 1 యోహాను 1:6). దాన్ని మనం బలపరచవచ్చు (1 తిమోతి 3:15).

మరో విధంగా చూస్తే దాన్ని మనం దాచిపెట్టవచ్చు (కీర్తనలు 40:10). దాన్ని అణచి వేయవచ్చు (రోమీయులకు 1:18). దాన్ని అబద్ధానికి అమ్మివేయవచ్చు (రోమీయులకు 1:25). మనం దానికి విధేయత చూపించడానికి నిరాకరించవచ్చు (రోమీయులకు 1:28; గలతీయులకు 5:17). దాన్ని మనం వ్యతిరేకించవచ్చు (2 తిమోతి 3:8). మనం దానినుండి మరలవచ్చు (2 తిమోతి 4:4; తీతు 1:4).

1 రాజులు 22వ అధ్యాయం తనను పట్టుకున్న సత్యాన్ని అహాబు ఎలా తృణీకరించాడు. యిక్కడ సత్యమును గురించిన సదరు విషయాలను పూర్తిగా అవగాహన చేసుకొనేందుకు ముందుగా మనం సత్యాన్ని స్వీకరించడం, తృణీకరించడం, దూషించడం అన్న విషయాలను చూద్దాం. సత్యాన్ని విసర్జించి, తృణీకరించడం ద్వారా ఎన్ని పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందో అన్న విషయాల గురించి ఎంతో శక్తివంతమైన పాఠాలు మనం ఈ అధ్యాయంలో కనుగొనగలం. అంతేగాక బైబిలు పట్ల మన వైఖరి ఎలావుంది అన్న విషయాన్ని కొంచెం గ్రహించగలం.

16వ వచనంలో ఎంతో అద్భుతమైన అభిప్రాయం వ్యక్తపరచబడింది: "ప్రభువు నామంలో కేవలం *సత్యమే తప్ప మరేదియు* మాట్లాడకుండాలని నిన్ను శాసిస్తున్నాను." (నొక్కి చెప్పింది నాది.) దురదృష్టవశాత్తు, ఈ మాటలు సత్యాన్ని తృణీకరించి దాని విషయం ఆకతాయితనంగా చూసిన వ్యక్తి నోటినుండి వచ్చాయి.

## మనం సత్యంతో ఆటలాడవచ్చు (22:1-17)

మనలో ఎవరినైనా "నీకు సత్యం కావాలా?" అని అడిగినట్లయితే "ఆ ... ఖచ్చితంగా కావాలి" అని అంటూ ఎగిరి గంతేసి చెబుతాం. వాస్తవానికి మనలో ఎవరం కూడ సత్యం కోసం అంత ఆసక్తి కనబరచం. 1964వ సంవత్సరంలో ఎరిక్ బెర్నె అనే రచయిత తన గ్రంథమయిన *ప్రజలు ఆడుకునే ఆటలు* అనే ప్రజల మానసిక తత్వం మీద వ్రాసిన గంథంలో ప్రజలు సత్యంతో చెలగాటం ఆడుతున్నారు అని కుండ బద్దలు కొట్టినట్టు వ్రాశాడు. 22వ అధ్యాయంలోని మొదటి భాగం అంతా ప్రజలు ఆడుకునే ఆటల గురించిన దృష్టాంతాలతో నిండుకొనియున్నది.

### "రాజీపడటం" అనే ఆట

దైవిక వ్యక్తి అనబడిన రాజు ఈ "రాజీపడటం" అనే ఆట ఆడినాడు.

> సిరియనులను ఇశ్రాయేలువారును మూడు సంవత్సరములు ఒకరితో ఒకరు యుద్ధము జరిగింపక మానిరి. మూడవ సంవత్సరమందు యూదారాజైన యెహోషాపాతు బయలుదేరి ఇశ్రాయేలు రాజునొద్దకు రాగా (1, 2 వచనాలు).

ఇది ఒక ప్రత్యేకమయిన సంఘటన. ఒక యూదా రాజు, మరొక ఇశ్రాయేలు రాజును యుద్ధ భూమిలో కాకుండా మరొక స్థలములో కలుసుకొన్న సంఘటన చరిత్రలో నమోదు చేయబడిన మొట్ట మొదటి సంఘటనగా దీనిని మనం గుర్తించగలం.[1] అహాబును వెళ్ళి కలుసుకోడానికి

యెహోషాపాతుకు గల కారణాలేమిటో మనం తెలుసుకోలేం. కాని దినవృత్తాంతాల గ్రంథకర్త[2] అనేక సంవత్సరాల క్రితం జరిగిన సంఘటనతో ఈ విషయాన్ని ముడివేస్తూ వెలుగులోకి వస్తున్నాడు: "యెహోషాపాతు ఒక వివాహ[3] సంబంధమైన హేతువు ద్వారా అహాబుతో సంబంధం పెంచుకుంటున్నాడు" (2 దినవృత్తాంతములు 18:1). తొమ్మిది సంవత్సరాలు లేదా అంతకంటె ముందో యెహోషాపాతు కుమారుడు, యెహోరాము, అహాబు మరియు యెజెబెలుల కుమార్తెయైన అతల్యాను వివాహం చేసుకున్నాడు.[4]

1 రాజులు 22 అధ్యాయం చివరిలో యెహోషాపాతు జీవితములో, "అతడు ఇశ్రాయేలు రాజుతో శాంతిపరమైన సంధిచేసుకున్నాడన్న" ముఖ్యమైన విషయం అతని జీవితములోని ఒక మైనస్ పాయింటుగా ఉంది (44 వచనం). యెహోషాపాతు పరిపూర్ణ వ్యక్తి మాత్రం కాదు, కాని యూదా రాజులందరిలోకెల్ల గొప్పవాడు. "అతడు తన తండ్రియైన ఆసా యొక్క మార్గాలన్నిటిని అనుసరించి, యెహోవా దృష్టికి అనుకూలముగా ప్రవర్తించుచు వచ్చెను" (43 వచనం).[5] యెహోషాపాతు జీవిస్తున్న దైవిక సంబంధమైన జీవితానికి విభిన్నంగా అంతవరకు ఇశ్రాయేలు రాజులందరిలో భక్తిహీనుడైనవాడు అహాబు (1 రాజులు 16:33). యెహోషాపాతు శాంతి కాముకుడు, తన పరిపాలనకు కేవలం శాంతి సమాధానాల అవసరమనుకొంటూ తన కుమారునికి అహాబు రాజు కుమార్తెతో వివాహ సంబంధం కుదుర్చుకున్నాడు.[6] అంతేకాదు అతడు అహాబుతో సంధిచేసుకున్నాడు.

యెహోషాపాతు భావాలు ఎంతో ఉన్నత్యమైనవి అనడంలో ఏలాంటి సందేహం లేదు. ఈ పరిస్థితుల్లో ఇరుపక్షాలకు శాంతి అనేదెంతో అవసరం, మేలుకరమైయున్నది. ఎందుచేతనంటే, రాబోవుకాలంలో ఇశ్రాయేలు తన పాపిష్ఠి విధానాలకు స్వస్థిచెప్పునట్లు తాను వారి మేలుకొరకు ఒత్తిడి తీసుకురాగలనన్న ఉద్దేశంతోనున్నాడు. కాని ఈ విధానంలో అయితే, అతడు చేసినది సూత్రప్రాయంగా తప్పు, అనుసరించుటకు ప్రమాదకరమైనది,[7] దాని ఫలితాలు భయంకరమైనవి.[8] శాంతిని కోరుకొనడం మంచిదే[9] కాని సత్యాన్ని ఫణంగా పెట్టి రాజీపడటం మాత్రం చేయకూడదు. జ్ఞానవంతుడేమంటున్నాడంటే, "సత్యాన్ని కొనుక్కొనండి దానిని అమ్మవద్దు" (సామెతలు 23:23). ఏదో శాంతిని కొనుక్కొందాంకదా అని సత్యాన్ని అమ్మవద్దు; అది ఎంతో అందని ధర చెల్లించినట్లవుతుంది జాగ్రత్త.

యెహోషాపాతు సమరయకు వచ్చినప్పుడు అహాబు బ్రహ్మాండమైన విందు చేశాడు. "అహాబు అతనికొరకు అనేక గొఱ్ఱెలను, ఎద్దులను బలి యిచ్చాడు" (2 దినవృత్తాంతములు 18:2). భోజనాల మధ్యలో అహాబు లేచి చిన్నగా చొరవ చేసుకొని యొర్దానుకావలివైపు ఉన్న పట్టణాన్ని గురించి మాట్లాడం మొదలు పెట్టాడు: "రామోత్గిలాదు మనదని మీరెరుగుదురు; అయితే మనము సిరియా రాజు చేతిలోనుండి దాని తీసికొనక ఊరకున్నామని చెప్పెను" (3 వచనం). యిక్కడ యెహోషాపాతు మేలుకోసమేగాని, అతడు "అతని సేవకులతో" మాట్లాడుతున్నాడు. యిక్కడ ఒక ఆట ఆడుతున్నాడు.

"రామోతుగిల్లాదు" అంటే అర్థం "రామోతు గిల్యాదులో ఉన్నాడు" అని అర్థం. గిలాదు ఒక మొరటు దేశం. అది యొర్దానుకు తూర్పు దిశగా ఉంది, యిది ఏలీయా యొక్క స్వదేశం.[10] రామోతు గిలాదు గోడలతో కూడుకున్నది. సరిహద్దులలో కోటగోడలు గల పట్టణము. యొర్దాను తూర్పునుండి ఇశ్రాయేలులోకి ప్రవేశించునప్పుడు ఈ పట్టణం ఎంత ఎత్తైన ప్రదేశంలోకి ఎంతో వ్యూహాత్మకంగా పగడ్బందీగా నిర్మించబడిన పట్టణమని

చూపరులకు కనిపిస్తుంది. ఏదైతేనేమి, ఇప్పుడది సిరియ సైన్యాల వారి ఆధీనంలో ఉంటూ ఇశ్రాయేలును నిత్యం భయకంపితులను చేస్తుంది. 1 రాజులు 20:34లో మనం చూసే విషయమేమంటే, సిరియా రాజైన బెన్హదదు తన "సోదరుడైన" అహాబుకు తను యిచ్చిన మాటను నిలుపుకోలేక పోయాడు.

అహాబు యెహోషాపాతుతో ముఖాముఖిగా యిలా అంటున్నాడు: "యుద్ధము చేయుటకు నాతోకూడ నీవు రామోత్గిలాదునకు వచ్చెదవా అని యెహోషాపాతును అడిగెను. అందుకు యెహోషాపాతు – నేను నీవాడనే; నా జనులు నీ జనులే నా గుఱ్ఱములును నీ గుఱ్ఱములే అని ఇశ్రాయేలు రాజుతో చెప్పెను" (1 రాజులు 22:4). ఇదంతా హుందాగ చెప్పిన మాటలు, "మనం యిద్దరం కలిసి యుద్ధానికెళదాం." దినవృత్తాంతముగల గ్రంథ కర్త దీనికి యింకొక మాట కలుపుతు, "మేము యుద్ధంలో మీతోనే ఉంటాము" అంటున్నాడు (2 దినవృత్తాంతములు 18:3).

యెహోషాపాతు అహాబుతో కలిసి యుద్ధానికి వెళ్ళడానికి అంత సంసిద్ధపాటుతో ఎందుకున్నాడు? బహుశ అది యూదా ఇశ్రాయేలు వారి మధ్య సంబంధబాంధావ్యాలు ఐక్యత సమకూర్చడానికే అయ్యుండవచ్చు. ఇంకో విషయమేమంటే రామోత్గిలాదును సిరియా ఆక్రమించుకొని యుండడంవల్లను రామోత్గిలాదు యూదా మీద నిరంతర భయం నిలిపియుండడంవల్లను, అది యెరూషలేముకు 40 మైళ్ళ దాపులో ఉండడంవల్లను, పరిస్థితులు యిలా వ్యతిరేకించివున్నాయి. బహుశ అహాబు మంచి వ్యాపారంలో మంచి అమ్మక దారుడు అయ్యుండవచ్చు. 2 దినవృత్తాంతములు 18 యిలా చెబుతుంది, "అహాబు అతన్ని రామోత్గిలాదు మీదికి పోవుటకు *అతని పురికొల్పెను*" అని (2 వచనం; నొక్కి చెప్పింది నాది). దీనికిగల కారణమేమైనా ఉండనివ్వండి, గాని యిది దేవునికి మాత్రం యిష్టమైందికాదు. యెహోషాపాతు యుద్ధంనుండి తిరిగి ఇంటికి వచ్చినప్పుడు అతడు దేవుని ప్రవక్తలను ఎదుర్కొనవలసి వచ్చింది:

> దీర్ఘదర్శి హనానీ కుమారుడునగు యెహూ అతనిని ఎదుర్కొనబోయి, రాజైన యెహోషాపాతుకు ఈలాగు ప్రకటనచేసెను – నీవు భక్తిహీనులకు [అహాబు మరియు అతని అనుచరులు] సహాయము చేసి యెహోవా శత్రువులకు [అహాబు మరియు యితర విగ్రహారాధికులకు] స్నేహితుడవైతివి గదా? అందువలన యెహోవా సన్నిధినుండి కోపము నీ మీదికి వచ్చును (2 దినవృత్తాంతములు 19:2).

దేవుడు తనను వెంబడించడానికి సమర్పించుకున్న వాళ్ళెవరైనా సరే వారు గనుక దుష్టత్వంతో, అది ఎంత "మంచి" ఉద్దేశంగా కనిపించినా, "దానితోవాళ్ళు రాజీపడినట్లయితే సహించలేడు, సంతోషించడు. మనం దుష్టత్వంతో చేయి కలిపినప్పుడు అది మంచు ముక్కలా కరిగి పోతుంది. యెహోషాపాతు ఒక శాంతికాముకునిగా తన చేయి చాచినవాడు; యిప్పుడు యుద్ధానికే కాలు దువ్వుతున్నాడు, తన జీవితాన్నే ఫణంగా పెట్టడానికి సిద్ధంగావున్నాడు.

### "వాళ్ళు ఏమి వినాలనుకుంటున్నారో దాన్ని వారికి చెప్పు" అనే ఒక ఆట (క్రీడ)

"వాళ్ళు ఏమి వినడానికి సిద్ధంగా ఉన్నారో దాన్ని వారికి చెప్పుము" అనే ఈ ఆటను అబద్ధ ప్రవక్తలు బాగా ఆడినారు. ఇశ్రాయేలు రాజుతో యెహోషాపాతు యిలా అన్నాడు,

"మొట్టమొదటిగా యెహోవా వాక్కు ఏమిటో విచారించి తెలుసుకో" అన్నాడు (5 వచనం). "మనం యుద్ధానికి వెళ్ళక ముందు అసలు యెహోవా యొక్క ఉద్దేశమేమిటో ముందుగా తెల్సుకుందాం." మనం గనుక ఏదైనా ముఖ్యమైన తీర్మానం చేయడానికి ముందుగా ప్రభువు[12] దగ్గరకెళ్ళి ఆయన మనకేం జవాబిస్తున్నాడో దాన్ని అంగీకరించడానికి యిష్టపడి ఉండాలి.

"దాదాపు నాలుగు వందల మంది ప్రవక్తలను ఇశ్రాయేలు రాజు సమకూర్చాడు" (6ఎ వచనం). వాళ్ళు యెహోవా ప్రవక్తలు కాదు. ఏదో ఒక సందర్భంలో మాత్రమే వారు యెహోవా నామమున మొరపెట్టారు (11, 12, 24 వచనాలు), కాని నిజమైన ప్రవక్త వాళ్ళందరిని అహాబు యొక్క ప్రవక్తలు అంటున్నాడు (22, 23 వచనాలు), యెహోవా ప్రవక్తలని పిలవడంలేదు. అలాంటప్పుడు వారెవరో అన్న సంగతి మనం చెప్పలేం. ఆ రోజున ఏలీయా చంపిన ఆ 450 మంది బయలు ప్రవక్తలకు మారుగా బహుశ అహాబు వారిని నియమించి యుండివుండవచ్చు. లేదా బహుశ వీరు చావు తప్పించుకున్న[13] అషేరా ప్రవక్తలైనా అయ్యుండవచ్చు. యిక్కడ ఒక వాస్తవాన్ని మనం గమనించాలి: వీరు రాజ దర్బారు ప్రవక్తలు. అహాబు తనకొరకు పెట్టుకున్న ప్రవక్తలు. అహాబు తానేమని వినాలనుకున్నాడో దాన్ని చెప్పే ప్రవక్తలు వీరు.

అహాబు వారి నడిగాడు, "నేను రామోత్గిలాదు పైకి యుద్ధానికి వెళ్ళమంటావా లేక ఆగిపొమ్మంటారా?" వాళ్ళు వెంటనే జవాబిచ్చారు, "వెళ్ళండి యెహోవా దాన్ని రాజు చేతులకు అప్పగించును" (6బి వచనం) "యెహోవా నామంలో" వారనడంలేదు అలా నిజమైన ప్రవక్తలు మాత్రమే జాగ్రత్తగా అంటారు.[14] వారు యెహోవానే ప్రస్తావించలేదు. యిక్కడ "ప్రభువు" అనే పదం హెబ్రీలో *adonai* అంటారు. అదికూడ బయలు ప్రవక్తను ఉద్దేశించి పలుకుతారు.[15]

ఈ 400 మంది ప్రవక్తలు యిచ్చిన జవాబు అంతా సందిగ్ధంగా ఉన్నది. "ప్రభువు రాజు చేతికి అప్పగిస్తాడు" గనుక "వెళ్ళుము" అని అన్నారు. "ప్రభువు" అంటే ఎవరు? యెహోవా లేక బయలా? "రాజంటే" ఎవరు? ఆ రాజు ఇశ్రాయేలు రాజా లేక సిరియా రాజా? అసలు "దాని" అర్థమేమిటి? దాని అర్థమేదైనా యుండవచ్చు,[16] అహాబు బెన్హదదు చేతికి అప్పగింపబడ్డాడు గనుక ఒకవేళ ఆ రాజు అహాబు అయ్యుండవచ్చు, (ఈ ప్రవక్తల సందేశం ఎలా ఉందంటే ఈ లోక మంత్రతంత్ర శక్తులను అనుసరించేవారు మాదక ద్రవ్యాలు మత్తు మందులు స్వాహ చేసే యుక్తిగల మంత్రజ్ఞులు, ఏ మనసుకు ఎలా చెబితే అతుకుతుందో అని మనిషికొక మాట మార్చి "ప్రవచించే" అబద్ధ ప్రవక్తలాంటివారు.)

వారు చెప్పే సందేహార్థపు సలహాలు, అబద్ధపు జవాబులకు యెహోషాపాతు తప్పక అసంతృప్తి చెందాడని మనకు తెలుసు. "యెహోషాపాతు – విచారణ చేయుటకై వీరు తప్ప యెహోవా ప్రవక్తలలో ఒకడైనను యిక్కడ లేడా అని అడిగెను" (7 వచనం). మీ బైబిల్లో చూడండి; "ప్రభువు" అనే మాట పెద్ద అక్షరాలతోవుంది అంటే, అది పరిశుద్ధ దేవుని నామాన్ని సూచిస్తుంది: యెహోవా. అప్పుడు యెహోషాపాతు, "ఏది సంభవించబోతుందో అడగడానికి నాకు దేవుని *నిజమైన* ప్రవక్త కావాలి" అంటున్నాడు.

**"నా – ఉద్దేశాలతో – ఏ సత్యమైతే – ఏకీభవించుతుంతో – అంతకాలం – ఆ – సత్యమే – నాకు – కావాలి" అనే ఆట (క్రీడ)**

ఒక భక్తిహీనుడైన రాజు "ఏ సత్యమైతే నా ఉద్దేశాలతో ఏకీభవిస్తుందో అంతకాలంవరకు

అది నాకు కావాలి" అనే ఆటను ఆడుచున్నాడు. యెహోషాపాతుకు తిరిగి జవాబిచ్చినప్పుడు అహాబు తన లక్షణాలను బయటపెట్టినాడు: "ఇమ్లా కుమారుడైన మీకాయా అను ఒకడున్నాడు; అతనిద్వారా మనము యెహోవావద్ద విచారణచేయవచ్చును గాని, అతడు నన్ను గూర్చి మేలు ప్రకటింపక కీడే ప్రవచించును" (8వ వచనం).

ఈ పాఠ్య భాగం అనేక విషయాలు చెబుతుంది:

మొదటిగా, మీకాయా అనే వేరే ప్రవక్త,[17] అహాబును అనేక సందర్భాల్లో ఎదుర్కొన్నాడు.[18] "మీకాయా" అను మాటకు అర్థం "యెహోవాలాంటివాడెవరు?" బహుశ ఏలీయా ఆనాడు కర్మెలు పర్వతం మీద చూపించిన ధైర్య సాహసాలకు గొప్పగా స్పందించిన ప్రవక్త అయివుంటాడు. యూదుల ఆచారం ప్రకారం అతడు 1 రాజులు 20వ అధ్యాయంలో అహాబును సవాలు చేయడానికి మారువేషంలో వచ్చిన ప్రవక్తయై ఉంటాడు.

రెండవదిగా, "సత్యం" అనేది ఎప్పుడూ అంత "ఆహ్లాదకరమైందిగా" యుండలేదు. "సత్యమనేది" ఎప్పటికీ ఒక "మంచివార్తగానే" ఉంటుంది అని అహాబు ఉద్దేశించాడు. సత్యమనేది ఎప్పటికి "మంచి" కాకపోవచ్చు కొన్ని సార్లు చాలా "చెడ్డగా" (భయంకరంగా) ఉండవచ్చు. ఒక పాత సామెతవుంది, "సత్యం బాధపరుస్తుంది." సత్యము కొన్నిసార్లు ఆరోగ్యం చేకూర్చుచున్నది కాని, సామెత తరుచుగా నిజమేనని దానిని విన్నప్పుడు మనం తలలూపుతాం.

నేను అబిలిన్ క్రిష్టియన్ కాలేజిలో హోమిలిటిక్సె సబ్జెక్ట్ చదువుకున్నాను, నా లెక్చరర్‌గారి పేరు డా. ఫ్రెడ్ బర్టన్. మొదటి సెమిస్టరీలో ప్రసంగాలు ఎలా సిద్ధంచేసుకోవాలి అనే సబ్జక్ట్ మీద కసరత్తు చేయవలసి వచ్చింది, చేశాను. అందరిలో ఫస్ట్ వచ్చి "ఎ" గ్రేడ్ సంపాదించుకున్నాను. తర్వాత ప్రసంగ అభ్యాసము ప్రారంభమైంది. నేను నా జీవితంలో ప్రసంగ పరీక్షల్లో ఎప్పుడు ఫస్ట్ వచ్చాను, అంతేగాక అనేక ప్రసంగాలు, సందేశాలను యిచ్చాను, కాబట్టి యిక అది నాకు సాధ్యమైన విషయం కానే కాదు అనుకున్నాను; యిక ప్రతి పరీక్షలో కూడ మొదటిగా "ఎ+" గ్రేడ్ సంపాదించుకుంటాననుకున్నాను కాని మొదట్లోనే నేను 'సి' సంపాదించుకున్నందుకు కెంతో కోపం వచ్చింది. నేను ప్రారంభ వాక్యాల్లో అంతా విమర్శలు గుప్పించాను, తక్కినదంతా మర్యాదదో కూడిన మన ప్రవర్తన ఎలా ఉండాలి అన్న దానిమీదే ఉంది. యిక హాల్లోనుంచి బైటకు రాగానే నేను వ్రాసుకున్న నోట్స్‌ను పరాపరా ముక్కలు ముక్కలుగా చింపి పట్టలేనంత కోపంతో గాలిలోకి ఎగర వేశాను. డా. బర్టన్‌గారు "గుడ్" అని అభినందిస్తాడనుకున్నాను; కాని ఆయనగారు వాస్తవాన్ని లేక సత్యాన్ని ముఖం మీద మాట్లాడినాడు. ఎలాగైతేనేం ఆయనగారు వాస్తవాన్ని సత్యాన్ని ఉన్నదున్నట్లు మాట్లాడినారు. కొన్నాళ్ళకు అది నాకు మేలు కోసమే ఉపయోగపడింది. నేను నా మాటల్లో అలవరచుకున్న చెడ్డ లక్షణాలను ఒక్కొక్కటి సరి చేసుకున్నాను. ఆ సమయంలో నాకు అంతగా యిష్టమని అనిపించకపోయినా అలా చేశాను!

మనం సత్యం కావాలి సత్యం కావాలి అంటాం, అలా నిజంగా అంటున్నామా? మనం డాక్టర్ దగ్గరకెళ్ళినప్పుడు అసలు మన ఆరోగ్య పరిస్థితిని గూర్చిన వాస్తవం లేక సత్యాన్ని తెలుసుకోవాలనుకుంటున్నామా లేక "అంతా బాగుంది" అని వినాలనుకుంటామా?[19] మనం తూనిక మీద నిల్చుని బరువు చూచుకునేటప్పుడు అసలు మనబరువెంతో ఆ వాస్తవాన్ని లేక సత్యాన్ని తెలుసుకోవాలని ఉన్నాము లేక "మీ బరువు ఉండాల్సినంత ఉంది ఏం పర్వాలేదు"

అన్న మాటలు వినాలని కోరుకుంటున్నామా?

మూడవదిగా, *అహాబు* అసలు సత్యాన్ని కోరుకోవడం లేనే *లేదు* అనే వాస్తవం మన మనసుకు వ్యక్తమవుతుంది. అంతేకాదు అతనేది వినాలనుకుంటున్నాడో అది తనకు చెప్పబడాలని కోరుకుంటున్నాడు:

> ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకును తనకొరకు పోగుచేసికొని, సత్యమునకు చెవి నియ్యక కల్పనా కథలవైపునకు తిరుగుకాలము వచ్చును (2 తిమోతి 4:3, 4).

అహాబు చుట్టు ఎలాంటి ఆత్మీయతగల వ్యక్తులున్నారంటే వారు అన్నిటికి "ఔను అంటూ" తలూపేవారే ఉన్నారు, అంటే దురద చెవులు ఏవి వినడానికి సిద్ధంగా ఉన్నాయో వాటిని చెప్పడానికి ఆరితేరినవారై సిద్ధంగా ఉన్నారు!

యెహోషాపాతు అహబును గద్దించాడు: "రాజైన మీరు అలాగనవద్దనెను" (8బి వచనం). అంటే అతడనేదేమంటే, "యెహోవా ప్రవక్తల విషయం అలా అనవద్దు, అతన్ని పిలవడానికి నిరాకరించవద్దు. ప్రభువు యొక్క వాక్యమేమైయున్నదో నేను తెలుసుకోడానికి యిష్టపడుచున్నాను."

"అప్పుడు ఇశ్రాయేలు రాజు తన పరివారములో ఒకనిని పిలిచి, 'ఇమ్లా కుమారుడైన మీకాయాను' శీఘ్రముగా ఇక్కడికి రప్పించుమని సెలవిచ్చెను" (9 వచనం). ఈ వచనం 26వ వచనం, గతంలో అహాబుతో అతడు "కీడును ప్రవచించినందుకు" మీకాయాను చెరసాల్లో వేశారు అని గుర్తుచేస్తున్నాయి (అది సత్యం పలకడం వల్లనే). అహాబు సంస్థానంలోని అధికారులు మీకాయాను "త్వరగా" కనుగొని అతనిని తీసుకు రావాడానికెళ్ళారు.

మీకాయాను తీసుకొని రావడానికి అధికారులు వెళ్ళినప్పుడు దృశ్యమంతా మారిపోయింది. "ఇశ్రాయేలు రాజును యూదా రాజగు యెహోషాపాతును రాజవస్త్రములు ధరించుకొని, షోమ్రోను గవిని దగ్గరనున్న విశాల స్థలమందు[20] గద్దెలమీద ఆసీనులైయుండి ..." (10ఎ వచనం). పట్టణపు గేటుల మీద ఎక్కడ బహిరంగ వ్యవహారాలు జరుగునో సూచిస్తారు. యిద్దరు రాజులు రాజవస్త్రములను ధరించుకొని తీసుకుపోదగ్గ గద్దెలమీద కూర్చునియున్నారు.

> ప్రవక్తలందరు వారి సమక్షమందు ప్రకటనలు చేయుచుండగా ... ప్రవక్తలందరును ఆ చొప్పుననే ప్రకటన చేయుచు – యెహోవా రామోత్గిలాదును రాజువైన నీ చేతికి అప్పగించును గనుక నీవు దాని మీదికి పోయి జయమొందుదువు అని చెప్పిరి (10బి, 12 వచనాలు).

ప్రవక్తలలో ఒకడైన సిద్కియా,[21] బహుశ *"నీ పాఠాలకు ఒక దృశ్యరూపాన్నివ్వండి"* అన్న నా పుస్తకమును ఆసాంతం చదివినట్టున్నాడు. అతను తన తలకు బలమైన ఇనుప కొమ్ములను తగిలించుకొని ప్రవక్తలందరిని కుమ్ముకుంటూ యిలా అరుచుకుంటు వెళ్ళినాడు, " 'వీటిచేత నీవు సిరియనులను పొడిచి నాశనము చేతువని' యెహోవా సెలవిచ్చుచున్నాడని చెప్పెను"[22] (11 వచనం).

11 మరియు 12 వచనాల్లో "**ప్రభువు**" వాక్కు అనే దానికి అంతా పెద్ద అక్షరాలతో వ్రాయబడియున్నవి; యిక ఈ ప్రవక్తలంతా యెహోవా నామంలో ఒకర్నొకరు

కుమ్ముకుంటున్నారు. అహాబు యెహోషాపాతుకు యీ ప్రవక్తలు ఎలాగైనా ఈ సందేశాన్ని చెప్పక తప్పదు. యిక్కడ వారు వారు ఆరాధించిన వందలాది మంది దేవుళ్ళలో ఎవరో ఒకరు యిద్దరిని వారి సందేశంలలో యిరికించడానికి వారికి ఎలాంటి యిబ్బంది లేదు. ఒకవేళ రాజు హెబ్రీ దేవుడైన "యెహోవా" ఏమి చెబుతున్నాడో తెలిసుకోదానికి యిష్టపడినట్లయితే చెప్పదానికి వారికెంతో సంతోషం.

### "నీకేది - మంచిదో - నన్ను - చెప్పనియ్యుము" అనే ఆట (క్రీడ)

బాగా కల్లబొల్లి మాటలు మాట్లాడు అధికారులు "నీకేది మంచిదో నన్ను చెప్పనిమ్ము" అని మాట్లాడినారు. "మీకాయాను పిలువబోయిన దూత ప్రవక్తలు ఏకముగా రాజుతో మంచి మాటలు పలుకుచున్నారు, గనుక నీ మాట వారి మాటకు అనుకూలపరచుమని అతనితో అనెను" (13ఎ వచనం). అందరు "కలసికట్టుగా అంగీకారంగా" ఉన్నారనడానికి అర్థం, ఆ విషయంలో "అందరూ యిష్టపడుతున్నారు" అని అర్థం. మన ప్రత్యర్థులందరు ఏక కంఠంగా దేవునికి వ్యతిరేకంగా ఏకరువుపెడుతుంటే మరో ప్రక్కగా ఒంటరిగా దేవుని పక్షంగా నిలిచి మాట్లాడాలంటే ఎంత కష్టమైన విషయమో చెప్పలేము.

"మాతో ఐక్యత మరియు సభ్యత" ఉందండోయ్ అంటున్నాడు సందేశకుడు. "పడవను అల్లలాడించ పోకు." "నీ మాట వారి మాటకు అనుకూలపరచుమనెను" (13బి వచనం). "నీవు గనుక అలా చేస్తే మేము బాగుంటాము. రాజుగారు సంతోషిస్తారు. నన్ను అందరు గౌరవంగా చూస్తారు. నీవు చెరసాల్లోనుండి బైటపడతావు. అందుకే ఏదో ఒక మంచిని మేలును మాట్లాడు!" ఈ మాటలు అంటున్న అధికారిని గురించి మనం గమనించినట్లయితే, యెషయా వ్రాసిన వ్యక్తి గుర్తుకొస్తున్నాడు, అతడు ప్రవక్తలకు ఏం చెప్పినాడంటే: "దర్శనము చూడవద్దని దర్శనము చూచువారితో చెప్పువారును - యుక్త వాక్యములను మాతో ప్రవచింపకుడి, [బదులుగా] మృదువైన మాటలనే మాతో పలుకుడి [అక్షరార్థంగా, మధురమైన]" (యెషయా 30:10).

చివరకు ఒక ధైర్యశాలియైన ప్రవక్త యిలా అంటున్నాడు, "ఈ ఆటంతా మర్చిపోదాం. ఉన్నది ఉన్నట్టుగానే మనము చెబుదాం." చివరకు, మనం కథానాయకుణ్ణి కలుసుకుందాం: "మీకాయా [అధికారులతో] - యెహోవా నాకు సెలవిచ్చునదేదో ఆయన జీవముతోడు నేను దానినే పలుకుదుననెను" (14 వచనం). ప్రసంగాలు చేసి, బోధలు చేసే మనమంతా ఈ మాటలను మన గుండెలమీద చెక్కోవాలి సుమా!

మీకాయా అహాబును కలుసుకోగానే యిక ఈ (క్రీడ) ఆట ఆడడం మొదలైంది, "రాజు - మీకాయా, నీవేమందువు? యుద్ధము చేయుటకు మేము రామోత్గిలాదుమీదికి పోదుమా పోకుందుమా?" అని అడిగెను (15ఎ వచనం). మీకాయా చెప్పిందాన్ని అహాబు లెక్క చేయలేదు; అతడు యెహోషాపాతు మేలు కోసమే అడుగుచున్నాడు, యెహోషాపాతు లాభానికే అహాబు అడుగుతున్నాడు, తను యెహోషాపాతు కొరకే అడుగుతున్నాని మీకాయాకు కూడ తెలుసని అహాబుకు తెలుసు. ... అంతా నాటకం ఆడుతున్నారు. మీకాయా కూడ ఆట ఆడుతున్నాడు. ఆ అబద్ధ ప్రవక్తలు ఏమి జవాబిచ్చారో అదే జవాబు మీకాయా కూడ యిచ్చాడు: "యెహోవా దానిని రాజువైన నీ చేతికి అప్పగించును గనుక నీవు దాని మీదికిపోయి జయమొందుదువనెను" (15బి వచనం).[23] గమనించండి యిక్కడ మీకాయా, "యెహోవా

ఈలాగు సెలవిస్తున్నాడు" అనే మాట అనలేదు.

కాబట్టి యిక్కడ మీకాయా ఏమని చెప్పాడో అది వాస్తవంగా చెప్పలేదని అందరికి అర్థమవుతుంది, ఇదే గనుక ఒక వీడియో చిత్రంగా చిత్రించినట్లయితే ఎంత బాగుంటుదబ్బా అని నేనిష్టపడుతున్నాను. అతను మాట్లాడే విధంగానే మాట్లాడినాడా లేక అతను కూడ ఒక ఆట ఆడుతున్నాడని అతని ముఖకవళికలే చెప్తున్నాయా?[24]

అహాబు మీకాయాతో యిలా అన్నాడు, లేక "నీ చేత ప్రమాణముచేయించి[25] యెహోవా నామమునుబట్టి నిజమైన మాటలే నీవు నాతో పలుకవలసినదని నేనెన్ని మారులు నీతో చెప్పితిని" (16 వచనం). ఆ మాటలు అనేటప్పుడు అతని మనసెలా పరిపరివిధాలా పోయిందో గదా! ఆహా, ఈ రోజుల్లో కూడ మత బోధకుల మీద విరుచుకుపడడంలేదా "సత్యమే మాట్లాడండి అని మీకు ఎన్నిసార్లు చెప్పాలి. మీకు అరకొర సత్యం కాదు అసలైన పూర్తి సత్యాన్ని కేవలం సత్యాన్నే అందించండి అని అరవడం లేదా!" యింతకు ముందు చూచినట్లుగా, ఈ అద్భుతమైన మాటలు ఎవరి పెదాల్లోనుండి, యితరుల లాభం కోసం కల్లబొల్లి మాటలు పలికే వ్యక్తినుండి.

ఈ అదునైన సమయంలో, దేవుని యొక్క ప్రవక్త యిలా అన్నాడు, "యిక ఆటలు కట్టి పెట్టండి! అసలు విషయమేదో ఉన్నదున్నట్లు చెప్పండి!"

> అతడు – ఇశ్రాయేలువారందరు కాపరిలేని గొఱ్ఱెలవలెనే కొండలమీద చెదరి యుండుట నేను చూచితిని వారికి యజమానుడు లేడు; ఎవరి యింటికి వారు సమాధానముగా వెళ్లవలసినదని యెహోవా సెలవిచ్చెను అని చెప్పెను (17 వచనం).

లేఖనములు బాగా పరిచయం అయినవారికి పదజాలం మీకాయా వాడినాడు. "దేవుని ప్రజలకొరకు వారికి ఒక నాయకుడు కావాలి లేనట్లయితే వారు కాపరిలేని గొఱ్ఱెలవలె ఉంటారు" (సంఖ్యాకాండము 27:16, 17)[26] అన్న భారంతో మోషే ప్రార్థించినప్పుడు వాడిన మాటల్లాగ ఉన్నాయి ఈ మాటలు. ఇశ్రాయేలీయులు ఒక "నాయకుడు లేని" జనాంగముగా చిత్రీకరించబడిన విధానం అక్కడ చేరిన వారికి అర్థమైంది, దాన్ని వారు అహాబు యొక్క చావు గురించిన ప్రవచనం అని గ్రహించియుండి యుంటారు.

## మనం గనుక సత్యంతో చెలగాట మాడినామంటే, పూర్తిగా ఓడి పోతాం[27] (22:18-23)

చావును గురించిన ప్రవచనం వాస్తవంగా అహాబును మోకరింప చేయాల్సింది, అంటే అది అతని చావును గురించి గత ప్రవచనంలాంటిది (చూడు 1 రాజులు 21:27), కాని అలా జరగలేదు. దానికి బదులు రాజే తన పరువుపోయినంతగా బాధపడ్డాడు. మీకాయా తన గురించి ఎప్పుడు మేలు పలుకడు అని తానంటున్న మాటలు ముమ్మాటికి వాస్తవాలని, దానికి సరైన ఋజువు యిదేనని గుర్తించాడు (18 వచనం). సత్యం ద్వారా అహాబు మేలు పొందిందేమి లేదు. అతను కేవలం దాంతో ఆటలాడినాడు.

అహాబు ఫిర్యాదునకు సంబంధించిన అసాధారణమైన వాక్య భాగమొకటి బైబిల్లో ఉంది. యిది మనం బైబిల్లో పూర్తిగా అర్థం చేసుకోలేని వాక్య భాగాల్లో ఒకటి. మనం ఒకవేళ కొన్ని

వాక్య భాగాలలోని వివరాలను పూర్తిగా అర్థం చేసుకోలేం, కాని అసలైన ముఖ్యాంశాన్ని మనం అర్థం చేసుకోలేకపోవడం అనేది మాత్రం జరగదు:

> మీకాయా యిట్లనెను – యెహోవా సెలవిచ్చు మాట ఆలకించుము; యెహోవా సింహాసనాసీనుడై యుండగా పరలోక సైన్యమంతయు ఆయన కుడిపార్శ్వమునను ఎడమ పార్శ్వమునను నిలిచియుండుట నేను చూచితిని – అహాబు రామొత్గిలాదుమీదికి పోయి అక్కడ ఓడిపోవునట్లుగా ఎవడు అతనిని ప్రేరేపించునని యెహోవా సెలవియ్యగా, ఒకడు ఈ విధముగాను మరియొకడు ఆ విధముగాను యోచన చెప్పుచుండిరి. అంతలో ఒక ఆత్మ యెదుటికి వచ్చి యెహోవా సన్నిధిని నిలువబడి – నేను అతనిని ప్రేరేపించెదననగా యెహోవా – ఏ ప్రకారము నీవతని ప్రేరేపించుదువని అతని నడిగెను. అందుకతడు – నేను బయలుదేరి అతని ప్రవక్తల నోట అబద్ధమాడు ఆత్మగా ఉందునని చెప్పగా ఆయన – నీవు అతని ప్రేరేపించి జయము నొందుదువు; పోయి ఆ ప్రకారము చేయుమని అతనికి సెలవిచ్చెను. యెహోవా నిన్ను గూర్చి కీడు యోచించి నీ ప్రపక్తల నోట అబద్ధమాడు ఆత్మను ఉంచియున్నాడు (19–23 వచనాలు).

దేవునికి ఎవరి సలహా సంప్రదింపులు అవసరం లేనట్టుగానే (రోమీయులకు 11:34, 35), మనం ఈ కథలో అన్ని వివరాలు మనం శబ్దార్థ ప్రకారం తీసుకోనవసరం లేదు. ఏదైతేనేం మూలాంశం అర్థంచేసుకోవడం ఎంతో సులభం. నాలుగు వందల ప్రవక్తలు అందరూ అబద్ధికులని మీకాయా అన్నాడు. వాళ్ళు బహుశ నిష్కపటమైన వారైనా అయ్యుండవచ్చు లేదా కాకపోయియుండవచ్చు; కాని వారు సత్యాన్ని మాత్రం చెప్పడం లేదు. అతడు అహాబుతో “యిదిగో, ప్రభువు ఈ నీ అందరి ప్రవక్తల నోట మోసపుచ్చు ఆత్మను ఉంచియున్నాడు” అన్నాడు.

ఈ వాక్యభాగం యిలా చెబుతుంది ఏమిటా అంటూ కొంత ఇబ్బందిగా కొందరు స్పందిస్తున్నారు. ఎందుచేతనంటే, “దేవుడు ఈ ప్రవక్తల నోట మోసపుచ్చు ఆత్మను ఉంచియున్నాడని.” “అది అంతగా బాగాలేదు.” దేవుడు ఈ నాలుగు వందల ప్రవక్తల ద్వారా మోసగించి, “నాల్గు వందల ప్రవక్తలద్వారా ప్రభువు అహాబును మోసపుచ్చి, మోసపోయినందుకు అహాబును శిక్షించాడు.” దేవుడు అవిశ్వాసుల హృదయాలను కఠినపర్చును అని మాట్లాడేవారి జాబితాలో ఈ వాక్యభాగాన్ని బహుశ చేర్చడం అత్యవసరం. దీనికనుగుణమైన ఆయా రెఫరెన్స్‌లు తరచి తరచి చూస్తే హృదయాలను కఠినపర్చడం దేవుడే *అనుమతి* యిచ్చినందువలన జరుగుతాయని, కాని యిది అందులో పాల్గొన్న ప్రజల *గుణ లక్షణములను* బట్టి జరిగింది. యిక్కడ జరిగింది కూడ అదే. అహాబు అబద్ధ ప్రవక్తల సందేశాన్ని విని మోసపోయాడు. యెహోషాపాతు అదే సందేశాన్ని విన్నాడుగాని మోసపోలేదు.

యిక్కడ చెప్పబడిన ముఖ్యాంశానికి అనుగుణంగాను, మన మనసులను ఆకట్టుకొనేదిగా ఉన్న వాక్య భాగం క్రొత్తనిబంధనలో కొట్టొచ్చినట్టుగా కనబడుతుంది. 2 థెస్సలొనీకయులకు 2:10లో “నశించుచున్నవారు తాము రక్షింపబడుటకై *సత్య విషయమైన ప్రేమను* అవలంబింపకపోయిరి” అని పౌలు అంటున్నాడు. (నొక్కి చెప్పింది నాది.) తరువాత ఆయన యిలా అంటున్నాడు:

> ఇందుచేత సత్యమును నమ్మక దుర్నీతియందు అభిలాషగల వారందరును శిక్షావిధి

పొందుటకై, అబద్ధమును నమ్మునట్లు మోసముచేయు శక్తిని దేవుడు వారికి పంపుచున్నాడు (2 థెస్సలొనీకయులకు 2:11, 12).

యిక్కడ మనం "అబద్ధమును నమ్మునట్లు మోసముచేయు శక్తిని *దేవుడు* వారికి పంపుచున్నాడు" అనే వాక్య భాగముతో అవస్థపడుతుంటాం. ఈ వాక్యములో ఉన్న విషయములన్నిటిని నేను ఎరుగను, కాని దేవుడు నీతి న్యాయములు గలవాడైయున్నాడు. మనం మోసపోయామంటే అది దేవుని తప్పుకాదు, అది *కేవలం మనం* సత్యాన్ని ప్రేమించ లేదు కాబట్టి అలా జరిగింది. యింతకంటె ప్రాముఖ్యమైన ప్రశ్న మరేది లేదు: మనం సత్యాన్ని ప్రేమిస్తునామా? ఎచ్. డబ్లు. షా గారు యిలా వ్రాస్తున్నారు: "సత్యం అనేది అంతగా అందుబాట్లో లేనిది, కాని అడిగినప్పుడెల్లా అడిగినదానికంటే మరి ఎక్కువగా సరఫరా చేయబడుతుంది."[28]

## మనం సత్యాన్ని తృణీకరించవచ్చు (22:24-28)

కొద్దిగా ఆలస్యమైనా మీకాయా యొక్క ఆ చిన్న కథను అర్థం చేసుకోవడంలో ఎలాంటి సమస్య అక్కడున్న వారికి ఎదురుకాలేదు. తన తలకు ఇనుప కొమ్ములు తగిలించుకొని ఆ ప్రాంగణమంతా పరుగెత్తుతున్న సిద్కియా పరుగెత్తుకుంటూ వచ్చి మీకాయాను చెంపమీద గట్టిగా కొట్టి సవాలు చేశాడు: "నీతో మాటలాడుటకు యెహోవా ఆత్మ నాయొద్దనుండి ఏవైపుగా పోయెను?" (24 వచనం). యింకో విధంగా చెప్పాలంటే, "మనం యెహోవా ఆత్మతో మాట్లాడుతున్నాం, అలాంటప్పుడు యెహోవా యొద్దనుండి సందేశం ఉందని చెప్పి దానికి విరుద్ధమైన వార్తను ఎందుకు చెప్పుతున్నావ్?"

ఈ విధంగా ప్రవర్తించడంవల్ల సిద్కియా తనకు ప్రభువు[29] యొక్క ఆత్మలేదని నిరూపించుకున్నాడు. ఎదుటి వ్యక్తిని చెంపమీద కొట్టి అవమాన పర్చడమనేది బహుశ యింతవరకు ఏ యుగంలో జరుగని సంఘటన. మీకాయేలు తిరిగి అతన్ని కొట్టలేదు, తనతో పోరాటానికి దిగమని సవాలు చేయలేదు. కాని తన తలను వూపి అవమానాన్ని సహించడం ఆ దేవుని ప్రవక్త చేయడం నేను చూచాను. తర్వాత బహు నిమ్మళంగా, నిబ్బరంగా, స్వచ్ఛంగా సిద్కియాతో మాట్లాడినాడు, "దాగుకొనుటకై నీవు ఆయా గదులలోనికి చొరబడు నాడు అది నీకు తెలియవచ్చునని అతనితో చెప్పెను" (25 వచనం). "నీవు దాక్కోడానికి వెళ్ళినప్పుడు ఎవరికి యెహోవా ఆత్మ ఉన్నదో దాన్ని నీవు గ్రహించగలవు." యిది బహుశ త్వరగా జరగబోవు సమయాన్ని సూచిస్తుంది. అదేమంటే, యుద్ధ రంగంలో అహాబు మరణించాడు అన్న వార్త ద్వారా – అనగా నాలుగు వందల మంది ప్రవక్తలు అహాబు యుద్ధంలో విజయమొందుతాడు అని చెప్పిన తర్వాత జరిగే సంఘటన. యెజెబెలుకు బహుశ ఈ నాలుగు వందల మంది తలకాయలు అవసరమైయున్నవేమో!

అప్పుడు ఇశ్రాయేలు రాజు – మీకాయాను పట్టుకొని తీసికొని పోయి పట్టణపు అధికారియైన ఆమోనునకును రాజకుమారుడైన[30] యోవాషునకును అప్పగించి – బందీగృహములో ఉంచి, మేము క్షేమముగా తిరిగివచ్చువరకు అతనికి కష్టమైన అన్నము నీళ్లు ఈయుడను ఆజ్ఞ ఇచ్చెను (26, 27 వచనాలు).

మీకాయా మరలా చెరసాలకు తిరుగు ముఖం పెట్టవలసి వచ్చింది. అక్కడ అతనికి పెట్టే చాలిచాలని ఆహారం బహుశ అహాబుతో "మేలు" మాట్లాడనందుకు అతనికి పడ్డశిక్ష అనుకోవచ్చు. యిప్పటికైనా మనం చూస్తున్నట్లు, ఎవరైనా ఉన్నదున్నట్టు సత్యాన్ని చెప్పితే ఎన్ని యిబ్బందులకు గురవుతారో!

మీకాయాతో అహాబు మాటలు మనం విన్నట్లయితే, "నేను యుద్ధంనుండి సజీవంగా తిరిగి వచ్చేదాక, నేను యుద్ధంలో చస్తాను అని నీవంటున్న మాటలను నేను నమ్మనే నమ్మను." మీకాయాను తిరిగి చెరసాలకు తీసుకొను వెళుతున్న సమయంలో, అహాబు మాటలను తిరిగి అతనిపైకే విసిరాడు మీకాయా: "ఒకవేళ నీవే గనుక క్షేమంగా వచ్చినట్లయితే, ప్రభువు అసలు నాతో మాట్లాడలేదనే మాట గుర్తుంచుకో." యిక్కడ ప్రవక్త అన్న మాటలకు పరీక్షించి ఆ మాటలు ఉన్నవి ఉన్నట్టుగా జరిగాయా లేదా నిరూపించవచ్చు (ద్వితీయోపదేశకాండము 18:20–22).[31] మీకాయా యింకా యిలా అన్నాడు, "ప్రజలారా మీరంతా వినండి" (28 వచనం). యిక్కడ "ప్రజలారా" అనేమాటకు హెబ్రీ భాషలో "అన్య జనులని" తర్జుమా చేయబడింది. అంటే అన్యజనాంగాలు అని అర్థం. కాబట్టి లోకంలోని రాజ్యాల ప్రజలందరికి యిదొక పాఠమని గుర్తించాలి.

అహాబు ఇసుమంతైనా స్పందించాడా? అబ్బే లేనేలేదు. అంతమువరకు సత్యాన్ని త్యజించాడు, త్రోసి వేశాడు.

## మనం గనుక సత్యాన్ని త్రోసివేస్తే గొప్ప విపత్తు సంభవింపక మానదు (22:29-39)

అహాబు యెహోషాపాతులు వారి ప్రణాళికలను కార్యాచరణ నిమిత్తమై రామోత్గిలాదు వైపుకు సాగి పోయారు (29 వచనం).

దీనిద్వారా అహాబు యొక్క స్వభావ లక్షణాలను చూస్తున్నాం. మీకాయా హెచ్చరిక చేసినప్పటికి అతను యుద్ధానికి కాలుదువ్వాడంటే అతడెటువంటివాడో అన్న విషయం మనం అర్థం చేసుకోవచ్చు. యెహోవా వాక్కు కోసం మనం వేచియుందాము అంటూ పట్టుబట్టిన యెహోషాపాతు సైతం అలా చేశాడు అంటే ఎందుకో అన్న విషయం మనకు మింగుడు బడడం లేదు కూడ. బహుశ ఆ విపత్కర పరిస్థితులనుండి ఒకవేళ తాను బైట పడలేనేమో అన్న ఉద్దేశంతో దీంట్లో పూర్తిగా దిగిపోయాడేమో. సత్యంతో మనం రాజీపడ్డామంటే మనలను సమస్యల్లో యిరికించి ఎంత అధో గతి పాలు చేస్తుందో చెప్పలేం. యెహోషాపాతు పరిస్థితుల్ని తన ప్రాణం మీదకు చేతులారా తెచ్చుకున్నాడు!

"నేను క్షేమంగా తిరిగి వస్తానంటూ" (27 వచనం) మీకాయాలు మాటలను తిరస్కరించాడు అహాబు. ఎలా అయితేనేం అతనిలో భయమేమి పోలేదు. వారు ఒక ప్రక్క యుద్ధ సన్నాహాలు చేసుకొంటున్నప్పటికి, అహాబుకు మాత్రం అనేక రాత్రులు నిద్రపట్ట లేదు, గతంలో ఏం జరిగింది తను ఏ ఏ విషయాలు చెప్పగా విన్నాడో అవే తలంపులతో సతమతమవుతున్నాడు:

> ... వాని ప్రాణమునకు మారుగా [బెన్హదదు] నీ ప్రాణమును, ... (20:42).

> ... ఏ స్థలమందు కుక్కలు నాబోతు రక్తమును నాకెనో ఆ స్థలమందే కుక్కలు నీ రక్తమును నిజముగా నాకును ... (21:19).

> ఇశ్రాయేలువారందరు కాపరిలేని గొఱ్ఱెలవలెనే కొండలమీద చెదరి యుండుట నేను చూచితిని ... యెహోవా నిన్ను గూర్చి కీడు యోచించి ... (22:17, 23).

అసలు యుద్ధం రోజు వచ్చేసరికి, అహాబు పరమ పిచ్చి వాడయ్యాడు. సహజంగా యుద్ధ సమయంలో రాజే సేనలను కదన రంగంలోకి నడిపిస్తాడు. అతడు కవచాన్ని ధరించి దానిపై రాజ వస్త్రాలు ఎంతో హుందాగా సైన్యధళాలంతటికి ముందు తన ఆశ్వం పై ముందువేస్తాడు. అందుకు విభిన్నంగా అహాబు యెహోషాపాతుతో ఏమంటున్నాడో చూద్దాం, "నేను మారువేషంలో యుద్ధానికి వెళతాను, కాని నీవు మాత్రం రాజవస్త్రాలు ధరించు" (30ఎ వచనం; నొక్కి చెప్పింది నాది). సెప్టూజంట్ అనువాదంలో, "నా వస్త్రాలను ధరిస్తాను" అని చెప్పబడింది. అహాబు యెహోషాపాతు తన్ను గమనించాలి అంటూ అతని దృష్టిని తనవైపుకు మళ్ళించుకుంటున్నాడు. మరలా మనం అడగవచ్చు, అలాంటప్పుడు యెహోషాపాతు ఎందుకు అంగీకరించాలి? వాస్తవానికి అతనికి తప్పించుకునే మార్గం లేక అలా చేశాడు. అతను సాలెపురుగు గూటిలో చిక్కుకున్నలాగ ఉన్నాడు; అతనెంత యిరుకున పడి విలవిలలాడినా యింకా చిక్కు ముడిలో చిక్కుకు పోతున్నట్లున్నాడు.

బెన్హదదు ముప్పది యిద్దరు సేనా నాయకులకు యిచ్చిన ఉత్తరువుల హెచ్చరికల గురించి అహాబు గనుక తెలుసుకున్నట్లయితే యింకా భయకంపితుడై యుండేవాడే:[32] "అల్పులతోనైనను ఘనులతోనైనను మీరు పోట్లాడవద్దు; ఇశ్రాయేలు రాజుతో మాత్రమే పోట్లాడుడి" అని ఆజ్ఞ యిచ్చెను (31 వచనం). వాళ్ళకు అతను చెప్పిందేమంటే, "ఏది ఏమైనాసరే, అహాబును పట్టుకొని చంపివేయండి" (యిది 20వ అధ్యాయంలో "సహోదరుడు" అహాబునకు దేవుడు విజయము యిచ్చిన తరువాత, తప్పించుకుని తిరుగుతున్న సమయంలో వారికివ్వబడిన హెచ్చరికలు!)

"ఇశ్రాయేలు రాజు మారువేషము వేసుకొని యుద్ధములో ప్రవేశించెను" (30బి వచనం). తన రాజ వస్త్రాలు ధరించుకొనడానికి బదులుగా ఒక సామాన్యమైన సైనికుడు ధరించుకునే దుస్తులు ధరించాడు అహాబు.

యుద్ధం బాగా చెలరేగినప్పుడు బెన్హదదు యొక్క ముప్పది యిద్దరు సేనా నాయకులు యెహోషాపాతు యొక్క రాజ వస్త్రాలు కనుగొన్నారు. అతడు అహాబు అనుకొని అతని ముట్టడించారు. వారిని చూడగానే యెహోషాపాతు "పెద్దగా అరచాడు" (32 వచనం). దినవృత్తాంతముల గ్రంథ కర్త యింకా యిలా అంటున్నాడు, "యెహోషాపాతు మొఱ్ఱ పెట్టినందున యెహోవా అతనికి సహాయము చేసెను, దేవుడు అతని యొద్దనుండి వారు తొలిగిపోవునట్లు చేసెను" (2 దినవృత్తాంతములు 18:31). వాస్తవానికి అలవాటు ప్రకారం ఈ దైవిక వ్యక్తి ప్రభువు యొక్క సహాయానికై అరచి అర్థించి యుంటాడు. అలా అరవడం అతనికే మేలు చేసింది, దేవుని హెచ్చరికను మీరి అవివేకిగా అతను యుద్ధానికి దిగినా అతన్ని గండాన్నుండి తప్పించింది, "రథాధిపతులు అతడు ఇశ్రాయేలు రాజు కానట్టు గురుతుపట్టి అతని తరుముట మానివేసిరి" (33 వచనం).

అహాబు ఆడిన ఆట అప్పటికప్పుడు బాగానే ఉన్నట్లనిపించింది. ఆ ముప్పది రెండు

మంది కళ్ళు గప్పి తప్పించుకుందామనుకున్నాడు కాని దేవునినుండి ఎవడూ తప్పించుకోలేడు గదా.[32] "ఒకడు తన విల్లు తీసి గురి చూడకయే విడువగా అది ఇశ్రాయేలు రాజుకు కవచపుకీలు మధ్యన తగిలెను" (34ఎ వచనం). యూదుల ఆచారపరంగా యిది నామాను అని చెబుతుంది, కాని మంచి నిపుణుడైనవాడు గురి చూడకుండ గాలిలోకి బాణాన్ని కొట్టడుగదా, ఇదంతా ఎలావుందంటే అప్పటికప్పుడే యుద్ధంలోకి నమోదు చేయబడ్డ పిల్ల సైనికుడు ప్రాణ భయంతో తన బాణాలన్ని చిందరవందరగా గురి పెట్టకుండ గాలిలోకి అన్ని దిక్కులకు ఎలా కొడతాడో అలావుంది. దేవుని ఉద్దేశ ప్రకారం ఒకానొక బాణం అహాబు ధరించిన యుద్ధ కవచాన్ని తప్పించుకొని వెళ్ళి అహాబు శరీరంలోని ఒక కీటలో గుచ్చుకుంది. సహజంగా యుద్ధ కవచం అనేది శరీరంలో ప్రతి ప్రాముఖ్యమైన అంగాలను రక్షించుతుంది కాని అక్కడకూడ మడతలు పడే సందులుంటాయి. ఆ బాణం పోయి సూటిగా వెళ్ళి అహాబు శరీరం యొక్క ముఖ్యమైన చోట గుచ్చుకొని అతన్ని తీవ్రంగా గాయపరచింది.[33] వాస్తవంగా ఒక నరం తెగింది రక్తం చిమ్మికొడుతుంది.

వెంటనే అహాబు తన రథసారధితో, "నన్ను యుద్ధరంగంనుండి బైటకు తీసుకొని పో నేను తీవ్రంగా గాయపడ్డాను" (34బి వచనం). "వెనక్కు మళ్ళుము! తిరిగి మళ్ళుము!" అరిచాడు రథసారధితో. ఎలాగైనా "నాడు యుద్ధము బలముగా జరుగుతుంది" (35ఎ వచనం). యుద్ధము హోరాహోరిగా జరుగుతున్నందున రథసారధి అహాబు ఆజ్ఞలకు శిరసావహించలేక పోయాడు. అహాబుకు రక్తం విపరీతంగా కారిపోతుంది శక్తిహీనుడై పోతున్నాడు తన సేవకుల సహాయం చేస్తుండగా చివరకు తన రథంలో వాలిపోయాడు (35బి; 2 దినవృత్తాంతములు 18:34).[34] అతని రక్తం రథంగుండా జాలువారుతూ నేలమీద పడింది, "సూర్యాస్తమయమందు అతడు మరణించాడు" (2 దినవృత్తాంతములు 18:34).

మీకాయా ప్రవచించినట్లు అహాబు చచ్చి పడిపోవడం అందరి కంటపడిన వెంటనే (17 వచనం), గొప్ప అలజడి రేగింది, "దండువారందరు తమతమ పట్టణములకును దేశములకును వెళ్లి పోవచ్చునని ప్రచురమాయెను" (36 వచనం). అతని పార్థివ శరీరాన్ని సమాధిచేయడానికి సమరయకు తరలించారు (37 వచనం), రక్తంతో తడిచిన అతని రథాన్ని పట్టణం చివరులో ఉన్న వాగు వద్దకు తీసుకొచ్చారు.

> వేశ్యలు[35] స్నానము చేయుచుండగా ఒకడు ఆ రథమును షోమ్రోను కొలనులో కడిగి నప్పుడు యెహోవా సెలవిచ్చిన మాటచొప్పున[36] కుక్కలు వచ్చి అతని రక్తమును నాకెను (38 వచనం).

వారు ఆ రథాన్ని వాగులో కడుగుతుంటే దూరంనుండి వెకిలిగా ముస్తాబైన వేశ్యలు తమను చూడడం గమనించారు. అహాబు రక్తాన్ని కొంత రక్తాన్ని ఊరు కుక్కలు నాకాయి. రథం కడుగుతున్నప్పుడు నీళ్ళలో కలిసి ప్రవహిస్తున్న రక్తపు నీటిని వేశ్యలు వాడుకున్నారు.

39వ వచనంలో అహాబు చరిత్ర ముగుస్తుంది, అతని జీవిత ఘట్టాల గురించి, యింకా అతడు నిర్మించిన వాటిని గూర్చిన జాబితాతో నింపబడింది. అవేమంత ముఖ్యమైనవి కావు. ఆ పట్టణాలు, దంతాల మందిరం అన్ని అంతరించి పోయాయి. చివరకు మిగిలిన మనుగడ ఏమంటే అహాబు సత్యాన్ని త్యజించిన జీవితం జీవించి సిగ్గుతో చచ్చాడని మాత్రమే.

# ముగింపు

జూలై 27, 1993లో బోస్టన్ సెలెటిక్ సైన్యాధికారియైన రెగ్గీ లూయిస్ గారు బ్యాస్కెట్ బాల్ ఆడుతు గుండె నొప్పితో మరణించారన్న వార్త విన్న అమెరికన్లు ఆశ్చర్యచకితులైయ్యారు. మూడు నెలల క్రితం రెగ్గీ గారు ఆట ఆడుతూ ఆడుతూ నేలకొరిగాడు. అ సమయంలో పన్నెండుమంది హృద్రోగ నిపుణులు అతని గుండె స్థితి బాగా లేదనియు యికనుండి బ్యాస్కెట్ బాల్ ఆటగాని మరే ఆటలు ఆడ కూడదని సలహాయిచ్చారు. రెగ్గీ గారు అస్పత్రిలో నుండి బైట పడిన మరుసటి నుండే మరో రోజు వేరే డాక్టర్లను సలహా అడిగాడు, డాక్టర్లు ఏం చెప్పారంటే అయ్యా మీ జబ్బు ఏమంత ప్రాణాంతకమైనది కాదు, మందులు వాడి కొంత వ్యాయామం చేస్తే కంట్రోల్ అవుతుంది అన్నారు. రెగ్గీ గారికి మొదటి సలహా కంటె ఈ రెండవ సలహా అతనికి నచ్చింది; ఎందుకంటె అలాంటి సలహా వినాలనే అతను కోరుకుంటున్నాడు.[37] కొన్ని నెలల తర్వాత అతను కోలుకొంటున్నాడని మంచి రిపోర్టులు వచ్చే సమయంలో బాస్కెట్ బాల్ ఆడుతూ హఠాత్తు మరణం చెందాడు.

అనేక మంది సత్యాన్ని తమ ప్రక్కనే వుంచుకోవాలని అనుకుంటారు – కాని ఏదో కొద్దిమందే సత్యం వైపు తాముండాలని కోరుకుంటారన్న సత్యం అందరికి విధితమే. యిక్కడ అహాబు యొక్క భయంకరమైన జీవితం మనందరిని ఆకట్టుకునేదిగా ఉంది. ఎందుచేతనంటే మనం సత్యాన్ని "ముమ్మాటికి సత్యాన్ని" కోరుకోవాలి అని తెలియజేస్తుంది.

ముగింపుకు ముందు మనం మరొక సంగతిని గ్రహిందాం: సత్యం క్రీస్తునుండి ఆయన వాక్కునుండి వేరు చేయబడలేదు, "నేనే … సత్యము" (యోహాను 14:6).[38] పౌలు కూడ సత్యము యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ "యేసులో సత్యమున్నది" అంటున్నాడు (ఎఫెసీయులకు 4:21). యేసు ఈ లోకమును విడిచి వెళ్ళిన తరువాత, తన అపొస్తలులను "సర్వ సత్యములోకి" (యోహాను 16:13) నడిపించుటకు ఆయన ఆత్మను పంపియున్నాడు. మనకు "యేసు క్రీస్తు యొక్క క్రొత్త నిబంధన" అని పిలుస్తున్న బయల్పాటును అనుగ్రహించాడు. యేసు క్రీస్తును గూర్చిన సత్యమును నమ్మునట్లు, ఆయన తన అపొస్తలుల ద్వారా బయలుపరచిన సత్యమునకు విధేయులగునట్లు దేవుడు మనకు సహాయము చేయును గాక!

---

సూచనలు

[1]"వ్రాయబడిన వృత్తాంతములు" గమనించినట్లయితే, నేను ఖచ్చితంగా చెప్పగలిగేదేమంటే గతంలోవున్న పరిచయాలను బట్టి అది సాధ్యమని. వాస్తవానికి యెహోషాపాతు, అహాబులు వాళ్ళ పిల్లల వివాహ సమయంలో కలుసుకున్నారు. [2]దినవృత్తాంతములు (2 దినవృత్తాంతములు 18) గ్రంథంలో ఈలాంటి చరిత్ర లిఖించబడియుండడం మనం చూడ్డం యిదే మొదటి సారి. దీనంతటికి కారణమేమంటే దినవృత్తాంతములు, యూదా యొక్క దక్షణ రాజ్యాల చరిత్ర పట్ల ఆసక్తి కనబర్చడం వల్లవే అంతేగాని ఉత్తర ఇశ్రాయేలు రాజ్యాలపట్ల కాదు. యెహోషాపాతు ఈ చరిత్రలో ఒక పాత్రగా ఉండియున్నాడు గనుక దినవృత్తాంతములలో లిఖించియున్నారు. [3]KJV దీన్ని "సమాంతర సంబంధ బాంధవ్యాలు" అని అంటుంది. [4]2 రాజులు 8:18, 27 చూడు. [5]2 దినవృత్తాంతములు 17:3, 4 చూడు. [6]యూదాను బట్టి చూస్తే ఇది చాలా భయంకరమైన కలయిక. అతల్యా అనువాడు యూదాతో బయలు ఆరాధనలు ప్రవేశపెట్టినవాడు. అహజ్యా మరణాంతరం దావీదు సంతతిని తత్సర బంధీకులను చంపడానికి ప్రయత్నించింది (చివరకు తన స్వంత మనమళ్లు మనుమరాడ్రను సైతం). సింహాసనాన్ని అధిరోహించే ప్రయత్నం చేసింది (యోవాషు ఒక్కడే తప్పించుకున్నాడు). [7]2 దినవృత్తాంతములు 19:2, 3. [8]1 రాజులు 22:32ff. [9]మత్తయి 5:9. [10]1 రాజులు 17:1.

[11]2 దినవృత్తాంతములు 6:14-17 గమనించు. 2 దినవృత్తాంతములు 20:35లో "యెహోషాపాతు కూడ కొంత అవివేకిగా ప్రవర్తించాడని" చెబుతుంది. అహాబు కుమారుడు అహజ్యాతో సంధికుదిరించుకోవడమే అతను చేసిన పొరపాటు. [12]1 సమూయేలు 23:2, 4. [13]యితర సలహాలుకూడ యివ్వబడినవి దాంట్లో ఒక వాస్తవమైన విషయమేమంటే వారిలో ఒకరికి హెబ్రీ నామమున్నది (11, 24 వచనాలు). దాని ద్వారా ఏమి అర్థమవుతుందంటే దిగుమతి చేసుకోబడిన బయలు, అషేరా ప్రవర్తలు కాదు అని. [14]1 రాజులు 14:7ff.; 17:1; మొదలైనవి. [15]ఈ దినవృత్తాంతాల రచయిత ఏమంటున్నాడంటే ఈ ప్రవక్తలు "దేవుడు" అనే మాటకు *ఎలోహీమ్* అనే మాటను పర్యాయపదంగా వాడుకున్నారని తెలుస్తుంది (2 దినవృత్తాంతములు 18:5). బయలును ఆరాధించేవారు కూడ "బయలును" "ఎలోహీమ్" అని కూడ అర్థవంతంగా అనుసరిస్తున్నారు. ఈ సందర్భంలో నాకొకటి గుర్తొస్తుంది అది 1970నుండి పాడటం వ్రాయించిన ప్రఖ్యాతునిగా యిక్కడ బీటిల్ గారి గురించి, అతను పాడిన: "నా ప్రియమైన ప్రభువా" (My sweet Lord) నేను తనయుడనయ్యేవాణ్ణి, ఎంతో మంది అభిమానులు అది యేసును గూర్చిన సంగీతం అనుకునేవారు, కాని వాస్తవానికది అన్యుడైన ఒక ఆత్మీయతను గూర్చిన పాట అది. [16]యిక్కడ "అది" అనే పదం ఏటవాలుగా వ్రాయబడింది, అది అనువాదకులమని. [17]పాత నిబంధనలో యిది సాధారణమైన పదం. [18]16 వచనంలోను, 2 దినవృత్తాంతములు 18:7లోకూడ చూడు. ("ఎప్పటికి కాదు ... కాని నిత్యము"). [19]లేదా నీవు వినిక పోయినచో పరవాలేదు, మేము మాత్రం వింటాము, "ఇదిగోండి యిక్కడ మీకొక మాత్ర ఉన్నది యిది రోజుకొకటి వేసుకున్నారంటే అది నీ సమస్యను తీర్చుతుంది." [20]యిది ఒక దిబ్బలాంటిది. ఎత్తుగావున్న మట్టి దిబ్బ అనవచ్చు. ధాన్యాన్ని సూర్లి కల్లం చేడానికి యిదొక అనుకూలమైన స్థలం. ప్రత్యేకంగా రాజుగారికి సంబంధించిన పనులకోసం చాలా అనుకూలమైన స్థలం.

[21]అతని పేరుకర్థమేమంటే, "యెహోవా యొక్క న్యాయము" అతని తల్లిదండ్రులు బహుశ ఈ పేరు వినడానికి కూడ బాగుంటుందనియైనా అతనికి పెట్టివుంటారు, లేదా ప్రభువుని గౌరవించడానికైనా పెట్టివుంటారా? అనిపిస్తుంది. ఒక వేళ సిద్కియ తలిదండ్రులు యెహోవాకు భయపడిన ఇశ్రాయేలీయులై యున్నట్లయితే సిద్కియా మాత్రం వారు తనను ఎలా పెంచారో ఆ మార్గాన్ని మర్చి పోయాడు. [22]వాఖ్యాన కర్తలు అనేక మంది ఏ అభిప్రాయాన్ని వ్యక్తపర్చుచున్నారంటే, సిద్కియా ఆలోచనతోనో అనాలోచనగానో అచ్చంగా మోషే మాటలనే ప్రతిధ్వనింపజేస్తున్నాడు, ఆ మాటలు ద్వితీయోపదేశకాండము 33:17లో ఉన్నాయి. [23]అధికారులంతా "ఒక్కమాటగా" అతనితో ఏమన్నారంటే నాలుగు వందలమంది ప్రవక్తలందరు "కలిసికట్టుగా" చెప్పిన సందేశం బహుశ సూటిగా దేవుడే అతనికి చెప్పినాడని అనుకోవాలని. [24]ఎవరైనా అందరికి బాగా విదితమైన విషయాన్నే ఏదో కొత్తగా చెబితే ఎలా అనిపిస్తుందో అలాగే అంటే "నీవెంత బాగున్నావు, చురుకైనవాడివి!" అని. బైబిల్లో అనేక చోట్ల హాస్యాస్పదంగా, వ్యంగ్యమైన ఆపేక్షణలు చేయడం చూస్తున్నాం. [25]"ఆజ్ఞాపించుట" అనే మాటకు "నేను నీతో ఒట్టు పెట్టి సత్యమే చెప్పాలని నిన్ను అర్దిస్తున్నాను" అని అర్థం. [26]ఇలాంటి పద సముదాయాన్నే యెహెజ్కేలు, యేసు, యింకా యితరులు కూడ వాడినారు. [27]"ఆటలు ఆడుట లేక ఈ క్రీడా కేళి" అనే దాన్ని విడమరచి విశ్లేషించి దాన్ని అసలైన లోతైన అర్థాన్ని గనుక మన మనస్సులో చిత్రించుకోలేక పోయామంటే దాన్ని విశేష అర్థం: "మనం *మోసపరచబడుచున్నాము*" అని. [28]Lewis Copeland, ed., *Popular Quotations for All Uses* (Garden City, N.Y.: Doubleday and Co., 1961), 469. [29]సిద్కియా ఆడిన ఆట చాల అడ్డదిడ్డంగా ఉంటూ తారుమారు చేసినా అతను అతని ఆస్థాన ప్రవక్తలు అంతా చాలా నమ్మకమైనవారు అనేది ఎంతైనా సత్యం అని కొందరంటారు. బహుశ వారు నమ్మకస్తులై అయ్యుండచ్చు. కాని సిద్కియ ప్రవర్తన దాన్ని నిర్ధారించదు. నేను ఎంతో మంది అబద్ధాల రాయుళ్ళను చూచాను వారిని గనుక ఎవరైనా అబద్ధికులు అంటే కోపంతో రెచ్చిపోతారు. [30]వీళ్ళంతా గతంలో మీకాయాతో కూడ ఉన్నవారు.

[31]యిర్మీయ 28:9 కూడ చూడు. [32]1 రాజులు 20:1, 16, 24. [33]ఇది అసలైన స్థలము కాదా అనే విషయంతో నిపుణులు అంగీకరించడం లేదు. [34]కొందరు రచయితలంటారు, అహాబు తన సైనిక దళాల మేలు కోసం అలా చేశాడు అంటారు. నేనేమని ఊహించుకొనుచున్నానంటే అతను యుద్ధ భూమినుండి వైదొలగాలని ఆశించాడు అంటే తాను అంత సుళువుగా దొరికిపోగలనని శత్రువు తలంచకూడదని తలంచాడు కాబట్టి. [35]KJV దీన్ని "ఆయుధం" అంటుంది అనగా యూదుల ఆచారపరమైన విధానంలో యిక్కడ వాడబడిన క్రియ "వేశ్యలు" అనేపదానికి దగ్గరగా ఉంటుంది. ఆధునిక అనువాదాలు "వేశ్యలు" అనే మాటనే వాడినారు. వారు ఆషేరా ఆలయాల్లో వేశ్యలు అయితే అయుండవచ్చు లేదా వేశ్యా వృత్తిలో ఉండకుండ మామూలుగా బ్రతికి ఉండవచ్చు. చివరకు ఏమని అర్థవుతుందంటే ఉత్తేజితుడైన రచయిత అహాబుయొక్క లజ్జాకరమైన చావును గూర్చిన వివరాలకు ఈ విషయాలన్ని వివరణగా తెలియజేస్తే మంచిదని వ్రాశాడని అర్థం చేసుకోవలసియున్నది. [36]నాబోతు రక్తం యెజ్రెయేలునొద్ద ఒలికింది. అతని రక్తాన్ని సమరయ దగ్గర కుక్కలు నాకినాయి. అందుచేత కొందరేమంటారంటే ప్రవచనం ఉన్నదున్నట్లుగా నెరవేరలేదు అని. బర్టన్ కాఫ్‌మేనె తన వివరణలో యిలా అంటున్నాడు, (1) అహాబు యొక్క పశ్చాత్తాపం అతని భక్తిగల ప్రవర్తనవల్ల ఈ ప్రవచనంలో కొన్ని మార్పు చేయబడియుండవచ్చు (1 రాజులు 21:27-29), మరియు (2) ఈ స్థలం యొక్క అర్థం మామూలుగా చూచినట్లయితే "ఈ ప్రాంతంలో" అని యెజ్రెయేలు సమరయలు ఇశ్రాయేలులో ఉన్నాయి బాగా దగ్గర దగ్గరగా ఉన్నాయి (బర్టన్ కాఫ్ మేన్‌గారి కామెంటులో *1 రాజులుకు సంబంధించిన విభాగం* 299, 300.) [37]అతని భార్య ఏమంటుందంటే అతడు మూడవ సలహా కోరుకున్నాడని. మంచినిపుణులైన ఈ జట్టు ఈ విషయాన్ని "అసలైన కారణాన్ని నిర్ధారించలేక పోతున్నారు." అతను రెండవ

ఉద్దేశాన్నే నమ్మినాడన్న వాస్తవాన్ని రెగ్గీగారు అంగీకరిస్తున్నాడు. [38]యెహాను 5:23 చూడు.

## దృశ్య సాధనాల-నోట్స్

మూడు పెద్దపెద్ద కార్డు షీట్లు తయారు చేసుకోండి మొదటి కార్డుమీద ఒక ప్రక్క పెద్ద అక్షరాలతో **"సత్యము"** అని వ్రాయండి. మరో ప్రక్క **"సత్యము గాక మరొకటి లేదు"** అని వ్రాయండి. యిది పరిచయం కోసం వాడుకోండి. యిక రెండవ కార్డుమీద **"సత్యముతో ఆటలాడటం"** అని ఒక ప్రక్క వ్రాయండి. మరో ప్రక్క **"విడిచి పెట్టు"** అని వ్రాయుము. దీన్ని మొదటిది, రెండవదియైన ప్రాముఖ్య అంశాలకోసం వాడుకొనండి. మూడవ కార్డుమీద ఒక ప్రక్క **"విడిచి పెట్టు"** అని వ్రాయుము, మరోప్రక్క **"బీధత్వం"** అని వ్రాయుము. దీన్ని మూడవ మరియు ప్రాముఖ్యమైన అంశాలపై వాడుకొనుము.

## పాఠం యొక్క సంక్షిప్త వర్ణన

**పరిచయం**

A. సత్యం ఎంతో ప్రాముఖ్యమైనది (యోహాను 8:32; సామెతలు 23:23).
   1. దేవుని వాక్యంలోని ఆయా భాషల్లో సత్యమును గూర్చి పొందుపరచబడియున్నది (యోహాను 17:17; 2 సమూయేలు 7:28; కీర్తనలు 119:142, 151, 160).
   2. ఈ సత్యముతో మనమేమి చేస్తాం.
      a. యిర్మీయా 5:1; 1 తిమోతి 4:3; 1 పేతురు 1:22; జకర్యా 8:16; ఎఫెసీయులకు 4:15; 1 రాజులు 2:4; 3:6; కీర్తనలు 86:11; యోహాను 3:21; 1 యోహాను 1:6; 1 తిమోతి 3:15.
      b. రోమీయులకు 1:18, 25, 28; గలతీయులకు 5:17; 2 తిమోతి 3:8; 4:4; తీతు 1:4.

B. 1 రాజులు 22 అధ్యాయాన్ని ధ్యానిద్దాం (తరచి చూద్దాం)
   1. దేవుని వాక్యమైన బైబిలు పట్ల మన వైఖరిని గురించి మరియు సత్యాన్ని విసర్జించడంవల్ల వచ్చే అనర్థాలు.
   2. ఈ పాఠం యొక్క ముఖ్యాశం 16వ వచనమునుండి తీసికోబడింది.

**I. మనం సత్యంతో ఆటలాడవచ్చు (22:1–17).**

A. దైవిక వ్యక్తి అనబడిన రాజు "రాజీపడుట" అనే ఆట ఆడినాడు (1–4 వచనాలు).
   1. యూదా రాజు ఇశ్రాయేలు రాజును దర్శించినాడు (2 వచనం) ఇది ఒక అసామాన్యమైన సందర్భం.
      a. రెండు ముఖ్యమైన అంశాలు:
         (1) ఒక వివాహం గురించి (2 దినవృత్తాంతములు 18:1;

2 రాజులు 8:18, 27).

(2) ఇశ్రాయేలులో శాంతిసంధి (44 వచనం).

b. యెహోషాపాతు యొక్క ఉద్దేశాలు ఎంతో ఉన్నత్యమైనవే, మనం కాదనలేం. కాని అతను చేసిందేమంటే తప్పుడు విధానం అనుసరించాడు. అవి ఆచరణకు భయంకరమైనవి, తద్వారా దాని పరిణామాలు ఎంతో హానికరమైనవి.

2. సిరియా మీదికి యుద్ధానికి అహాబుతో కలిసి వెళ్ళడానికి యెహోషాపాతు తీర్మానించాడు (3, 4 వచనాలు), కాని అది ప్రభువును అసంతృప్తిపరిచేది అయినప్పటికి అలా చేశాడు (2 దినవృత్తాంతములు 19:2) గదా!

B. "వాళ్ళు ఏమి వినాలనుకుంటున్నారో దాన్ని వారికి చెప్పు" అనే ఆటను ఈ అబద్ధ ప్రవక్తలు ఆడినారు (5–7 వచనాలు).

1. ప్రభువువద్ద విచారము చేయుమని ఆ యెహోషాపాతు మొత్తుకుంటున్నప్పటికి (5 వచనం). అహాబు మాత్రం నాలుగువందల మంది ప్రవక్తలను పిలిపించాడు (6 వచనం).

a. వీళ్ళంతా అహాబు యొక్క ఆస్థాన ప్రవక్తలు. తను ఏమని వినాలనుకున్నాడో అది వినడానికి అహాబు నియమించుకున్నవారు.

b. వారు యిచ్చిన తిరుగు జవాబు ఎంతో సందేహార్ధంగా ఉంది. "ప్రభువు" (*adonai*) అనే మాట ఒక ప్రక్క బయలుకు వర్తించినట్లుంది మరో ప్రక్క యెహోవాకు వర్తిస్తుంది.

2. యెహోషాపాతు అంతటితో సంతృప్తి చెందక యెహోవా యొక్క ప్రవక్త కోసం అడిగాడు (7 వచనం).

C. "సత్యం నాతో ఏకీభవించునంతకాలం ఆ సత్యం నాకు కావాలి" అనే ఆటను (క్రీడ) దైవభక్తిలేని రాజు ఆడుచున్నాడు (8:11 వచనాలు).

1. మీకాయా యెహోవా యొక్క ప్రవక్త, కాని అహాబు ఏమంటున్నాడంటే అతడు ఎప్పుడు మేలు ప్రవచించేవాడు కానే కాదు కీడునే ప్రవచిస్తున్నాడు అందుచేత అతన్ని నేను ద్వేషిస్తున్నానంటున్నాడు (8 వచనం).

a. అహాబుకు "ఔను అని చెప్పే మనుష్యులు" ఆత్మీయులు కావాలి (గమనించు 2 తిమోతి 4:3, 4).

b. కొన్నిసార్లు సత్యం కూడ మనసును నొప్పిస్తుంది గాయపరుస్తుంది!

2. మీకాయాను రప్పించువరకు (9 వచనం), ఆ నాలుగు వందల ప్రవక్తలు అహాబు ఏమని వినడానికి యిష్టపడినాడో దాన్ని బాగా చెప్పారు (10–12 వచనాలు).

a. ఇప్పుడు వారు యెహోవా పక్షంగా ఆ పని చేశారు (11, 12 వచనాలు); వాళ్ళు ఆరాధించే దేవుళ్ళ పెద్ద పట్టికలో యెహోవా పేరు యిరికించడం వారికేమి కష్టమైన పని కాదు.

b. ఒకతనికి సిద్కియా అని నామకరణం చేయబడింది (11 వచనం).

D. మృదువైన మాటల నేర్పరియైన అధికారి, "నీకేది–మంచిదో–నన్ను–చెప్పనియ్యుము" అనే ఆట (క్రీడ) ఆడినాడు (13 వచనం; యెషయా 30:9, 10).

E. ఈ ధైర్యంతుడైన ప్రవక్త యిలా అన్నాడు, "ఈ ఆటలన్నిటికి స్వస్థి చెబుదాం! ఏదైనా ఉన్నదున్నట్టు చెపుదాం!" (14–17 వచనాలు).

1. మీకాయా యొక్క ప్రారంభ స్పందన (15 వచనం) 16 వచనంలో వాస్తవ భావమునకు దారితీసింది. దారితీస్తుందంటే శ్రోతలు సత్యం కోసం కోరుకోవడం జరుగుతుంది అంతేకాదు "సత్యం, ముమ్మాటికి సత్యమే" కావాలి అని కోరుకోవడం జరిగింది సుమా!

2. దేవుని ప్రవక్తలు "ఉన్నది ఉన్నట్లుగా" చెప్పినారు (17 వచనం): ఆ ప్రవక్త అహాబు యొక్క చావు గురించి ప్రవచించాడు.

**II. మనం గనుక సత్యంతో చెలగాటమాడినామంటే, పూర్తిగా ఓడి పోతాం (22:18–23).**

A. అహాబు ఆటలాడడం కొనసాగిస్తున్నాడు (18 వచనం).

B. బైబిల్లోని ఒక అసమాన్యమైన భాగాన్ని చూస్తున్నాం (19–23 వచనాలు).

1. దేవునికి మరొకరి సలహాగాని, హితవు చెప్పుట గాని అవసరం లేదు (రోమీయులకు 11:34, 35), అందుచేత మనం ప్రతి పదాన్ని శబ్దార్థం ప్రకారం తీసుకోకూడదు. యిక్కడ నాటకీయంగా చూచినట్లయితే అహాబు ప్రవక్తలు అంతా అబద్ధాలకోరులు (అబద్ధాలు రాయుళ్ళు) సుమా!

2. ఎవడైనా సరే సత్యాన్ని చిన్న చూపు చూస్తే, సత్యాన్ని కించపర్చితే దేవుడు, వానిని నిలువునా మోసపోయేటట్లు చేస్తాడు, అంటే అబద్ధాన్ని నమ్మడం, చివరకు మోసపోవటం అవుతుంది గదా! (2 థెస్సలొనీకయులకు 2:10–12 చూడు).

**III. మనం సత్యాన్ని తృణీకరించవచ్చు (22:24–28).**

A. సిద్కియా సత్యాన్ని త్రోసివేశాడు (24, 25 వచనాలు).

1. మీకాయా యొక్క "సంక్షిప్త కథను" అర్థం చేసుకోవడంలో సిద్కియాకు ఏలాంటి యిబ్బంది కలుగలేదు (24 వచనం).

2. అహాబు మరణానాంతరం యెజెబెలు భయంనుండి దాగియున్న సిద్కియాను గురించి 25 వచనం మన గమనానికి తెస్తుంది.

B. అహాబు సత్యాన్ని తృణీకరించాడు (26–28 వచనాలు).

1. "నేను తిరిగి వచ్చేవరకు" అనే మాట అహాబు హెచ్చరికను త్రోసివేశాడు.

2. అందుకు ప్రతిగా మీకాయా చెప్పినట్లు "నీవు గనుక క్షేమంగా తిరిగివస్తే నేనసలు నిజమైన ప్రవక్తను కానే కాను" (28 వచనం; దినవృత్తాంతములు

18:20–22 చూడు).

**IV. మనం గనుక సత్యాన్ని త్రోసివేస్తే గొప్ప విపత్తు సంభవింపక మానదు (22:29–39 వచనాలు).**

A. అసలు జరగాల్సిన యుద్ధము కాదు (29–33 వచనాలు)

1. పిరికి అహాబు తానొక సామాన్యమైన సైనికునిగా మారువేషం వేసుకొని, యెహోషాపాతును అతని రాజ వస్త్రాలు ధరించమని చెబుతున్నాడు (29, 30 వచనాలు).
2. బెన్హదదు సేనాధిపతులు యెహోషాపాతును చూచి అతను అహాబు అనుకున్నారు, కాని యెహోవా అతనిని కాపాడినాడు (31–33 వచనాలు; 2 దినవృత్తాంతములు 18:31).

B. ముందుగానే తెలియ జేయబడిన మరణ వార్త (34–39 వచనాలు)

1. గురిచూడక కొట్టబడిన బాణము తిన్నగా వచ్చి అహాబు కవచపు సందులో దూరి అతని నరాన్ని తెంపివేసింది (34 వచనం).
2. యుద్ధం నుండి అహాబు మరలి వెళ్ళాలని ప్రయత్నించాడు (34 వచనం), కాని అది సాధ్యపడలేదు (35 వచనం). అతను అతని రథంలో తూలి పడి చచ్చాడు (35 వచనం; 2 దినవృత్తాంతములు 18:34). అతని శవం సమరయకు కొనిపోబడింది (37 వచనం).
3. రక్తమయమైన అతని రథాన్ని కడగడానికి దగ్గరలో ఉన్న వాగు వద్దకు తీసుకొని వెళ్ళినాడు, “కుక్కలు అతని రక్తాన్ని నాకినవి … అది యెహోవా వాక్కు” ప్రకారం జరిగింది (38 వచనం).

**ముగింపు**

A. ఈ అహాబు కథనం ఎలాంటి కఠిన హృదయులనైనా సత్యము యొక్క వాస్తవం వైపు మళ్ళిస్తుంది “సత్యం కేవలం సత్యమే కావాలి” అన్న స్థితికి నడిపిస్తుంది కదా!

B. ఈ రోజున, సత్యాన్ని క్రీస్తునుండి ఆయన వాక్కునుండి వేరుచేయలేము (యోహాను 14:6; 5:23; ఎఫెసీయులకు 4:21; యోహాను 16:13). క్రీస్తును గూర్చిన సత్యమును నమ్ముటకు, క్రీస్తు తన అపొస్తలులద్వారా బయలుపరచిన ఆ సత్యమునకు విధేయత చూపుటకు దేవా మాకు సహాయము చేయండి.